క్లుప్తంగా

పోలీసుల ఆకస్మిక తనిఖీ



ముచ్చుమిల్లి అపార్ట్‌మెంట్స్ వద్ద స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లతో పోలీస్ అధికారులు, సిబ్బంది

రామచంద్రపురం: సాధారణ ఎన్నికల నేపథ్యంలో బయట వ్యక్తుల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు రామచంద్రపురం ముచ్చుమిల్లిలోని రాజీవ్ గృహకల్ప అపార్ట్‌మెంట్స్‌లో తనిఖీలు చేసినట్లు రామచంద్రపురం డీఎస్పీ బి.రామకృష్ణ వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు సీఐ పి.దొరరాజు, ఎస్సైలు కె.సురేష్, జానీబాషా, సర్కిల్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా మద్యం బాటిళ్లు, సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 28 మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించామని, వాహనాలకు సంబంధించిన యజమానులు పత్రాలు తీసుకు రాకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సీతారామ క్షేత్రంలో విశేష పూజలు



పూజలు అందుకుంటున్న సీతారామచంద్రులు

మండపేట: పట్టణంలోని బురుగుంట చెరువు సమీపాన ఉన్న శ్రీ సీతారామా క్షేత్రంలో శనివారం ఏకాదశి సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. క్షేత్రంలో కొలువు తీరిన సీతారామ చంద్రులకు అభిషేకాలు జరిపించారు. ఆలయ నిర్వాహకులు మల్లిపూడి గనేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యుల వారి ఆధ్వర్యంలో పూజారులు పలు రకాల సేవలతో పూజాధికాలు నిర్వహించారు. భక్తులు తరలి వచ్చి పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఏ పార్టీకీ మద్దతు ఇవ్వడం లేదు

రామచంద్రపురం రూరల్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్, శాసన సభ ఎన్నికల్లో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని ఆ పార్టీ జిల్లా నాయకుడు చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ద్రాక్షారామలో గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయం వద్ద శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. గడచిన 30 సంవత్సరాలుగా పీడిత ప్రజల తరపున పోరాడుతున్నామని, పోరాటాలతోనే తలరాతలు మారతాయి తప్ప ఎన్నికలతో ఒరిగేది ఏదీ లేదని తెలిపారు.

'దాసరి'కి ఘన నివాళి



దాసరి నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామారెడ్డి తదితరులు

రామచంద్రపురం: ప్రముఖ సినీ దర్శకులు దాసరి నారాయణరావు జయంతిని పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ డేను పురస్కరించుకుని సినీ దర్శకులు కత్రి రామారెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, కో డైరెక్టర్ మురుగదాస్, సినీ నటులు మేడపాటి భామిరెడ్డి, ఫులగం వెంకట రెడ్డి తదితరులు దాసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్శకుడు రామారెడ్డి మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో నారాయణరావు లాంటి దర్శకులు మరొకరూ లేరని, అందుకే సినీమా ఇండస్ట్రీ ఆయన పుట్టిన రోజు నాడే దర్శకుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

పి.గన్నవరం: ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ముంగండ జెడ్పీ హైస్కూల్, పండితరాయల భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి మంచి శిక్షణ ఇచ్చారని ఆర్‌ఓను ఎ.శ్రీరామచంద్రమూర్తిని కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. ఆయన వెంట ఏఆర్ఓ షేక్ హుస్సేన్, డీటీ దేవళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఉచిత మంచినీటి ట్యాంకర్లు ప్రారంభం

సఖినేటిపల్లి: రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న దీప్తి ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఓఎన్జీసీ సహకారంతో మండలంలో తీర ప్రాంతాలైని తొమ్మిది గ్రామాలకు ఉచిత మంచినీటి సరఫరాను ట్యాంకర్లు ద్వారా ప్రారంభించారు. దీనికి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు ఎంపీ బాపామణి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



నాగుల చెరువులో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని నాగులచెరువు, వాకతిప్ప, మాచర, టేకి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ శీలం గోవిందు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు వాసంశెట్టి సునీత, కుక్కల నాగమణి, కొరిపెల్ల వెంకట నాగస్రవంతి, ఉమ్మిడిశెట్టి వీరవేణి, గ్రామ కమిటీల అధ్యక్షులు వాసంశెట్టి విష్ణు, కుక్కల బాలయ్య, మేడిశెట్టి త్రిమూర్తులు గ్రామ పర్యటనలో ఎమ్మెల్సీ తోట వెంట నడిచారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ కరోనా వంటి ఆర్థిక సమస్యలను సైతం లెక్క చేయకుండా పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు మేడిశెట్టి గోవిందు, కరెడ్ల శ్రీనుబాబు, పుట్టా జానికి రామయ్య నాయకులు కొరిపెల్ల ఆనందరావు, రాయుడు జగపతి, కప్పల శ్రీను, కోరిపెల్ల వీరవెంట సత్యనాయణ, సుదర్శన్, నక్కా శ్రీను, దాసి రాంజీ అంబేద్కర్, మేడిశెట్టి దుర్గారావు, సాదే కృష్ణ, మాసాబతుల వెంకట్రావు, సూరంపూడి త్రిమూర్తులు, చీకట్ల సుబ్బారావు పాల్గొన్నారు.

త్రిమూర్తులుకు మద్దతుగా కేశవరంలో ప్రచారం

మండపేట: గత ఏ నాయకుడు చేయని విధంగా కేశవరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును గ్రామస్తులంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు అన్నారు. శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు విజయం కోసం ప్రచారం చేశారు. ఆయన వెంట నాయకులు సలాది శివ, మాజీ ఎంపీటీసీ తుపాకుల ప్రసన్నకుమార్, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బందెల సాయిరామ్, లాజర్, రవి, చిట్టిబాబు, గణేష్, రాజు,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థి త్రిమూర్తులు విజయం కోసం ప్రచారం నిర్వహిస్తున్న వెంకన్నబాబు



రాయవరంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న వెంకటరమణ, సుబ్బరామారెడ్డి తదితరులు

జగన్‌తోనే జనరంజక పాలన

రాయవరం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, మండపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు జనరంజక పాలన అందించారని ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి అన్నారు. రాయవరంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి శనివారం మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మళ్లీ కొనసాగాలంటే ఎమ్మెల్యేగా తోట త్రిమూర్తులు, ఎంపీగా రాపాక వరప్రసాదరావులకు 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఉప సర్పంచ్ బొడ్డు శ్రీను, దేవస్థానం చైర్మన్ పులగం శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పోలిమాటి సుధాకర్, మాజీ ఎంపీపీ కోట బాబూరావు, మండల శాఖ అధ్యక్షుడు గంగాధరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



గొల్లపుంతలో పార్టీలో చేరిన యువకులతో పృథ్వీరాజ్, శేఖర్ నాయకులు

మండపేట: పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ మెండు బాపిరాజు ఆధ్వర్యంలో వార్డులో యువకులు వైఎస్సార్ సీపీలో అధిక సంఖ్యలో చేరారు. శుక్రవారం రాత్రి గొల్లపుంత రామాలయం వద్ద ఏర్పాటు సభలో వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, ప్రముఖ వ్యాపారవేత్త నేమాని కృష్ణ రాజ శేఖర్‌లు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. అనంతరం బాపిరాజు పేరుపేరునా యువకులను, వార్డులోని పెద్దలను వారికి పరిచయం చేశారు. పృథ్వీ, శేఖర్‌ల సమక్షంలో 40 మందికి పైగా వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ పార్టీలో యువత చేరడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాపిరాజు మాట్లాడుతూ ఈ చేరికలతో తన వార్డులో ఉండే గొల్లపుంత, చిన్న గొల్లపుంత వీధులు తోట త్రిమూర్తులు అడ్డాగా మారాయన్నారు. చేరిన వారిలో గనిశెట్టి పెద్దబ్బు, గనిశెట్టి రాంబాబు, చల్లా రాంబాబు, పెండ్యాల సతీష్, మెండు శ్రీను, నారామంతుల సాయి, ఏపుగంటి ప్రకాష్, రెడ్డి దుర్గాప్రసాద్, ఏపుగంటి రాజా, డి లోకేష్, మెండు వెంకటేష్, మెండు సతీష్, మోటుపల్లి షణ్ముఖ్, మీసాల పండు, బి.నితీష్, సీహెచ్ వినయ్, రెడ్డి గణేష్, ఎల్.అభిషేక్, ఎస్ చిన్ని, జి.శ్రీనివాస్, టి.రాజేష్, గున్నా అరుణ్ కుమార్, చిట్టూరి ప్రసాద్, యాలం అప్పారావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ చిట్టూరి సతీష్, నాయకులు దూలం చక్రవర్తి, టేకుముడి శ్రీనివాస్, బుద్దయ్య కాపు, మెండు శ్రీనివాస్, శాకా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కాజులూరు: పలు గ్రామాలలో శనివారం సచివాలయ వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. చేదువాడలో తొమ్మిది మంది, గొల్లపాలెంలో ఆరుగురు కాజులూరులో నలుగురు రాజీనామాలు చేసి ఆయా గ్రామ సచివాలయంలో కార్యదర్శులకు తమ రాజీనామ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ గత ఐదేళ్లగా పింఛన్ల పంపిణీతోపాటు పలు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేయడంతో తమకు కేటాయించిన కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచామన్నారు దీంతో తమ వలంటీర్ పనికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు.

కూటమికి ఓటేస్తే సంక్షేమం లేనట్టే..



గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్

కె.గంగవరం: రాబోయే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే సంక్షేమానికి తిలోదకాలు ఇస్తారని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. దంగేరు గ్రామంలో శనివారం ఆయన జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలు ఏ లబ్ధి కావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించుకోవల్సి వచ్చేదని, కానీ జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ 58 నెలల కాలంలో అర్హులైతే చాలు సంక్షేమం ఇంటి గుమ్మంలోకే వచ్చేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలిపారు. కూటమిని గెలిపిస్తే సంక్షేమం గోవిందేనని అన్నారు. అందుకే ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి, రాజానగరం పరిశీలకులు వట్టికూటి రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవింద రాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహా కమిటి సభ్యులు బత్తుల అప్పారావు, ఎంపీటీసీ కొప్పిశెట్టి లక్ష్మణ్ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే శెట్టిబలిజల అభివృద్ధి

- ఎంపీ పిల్లి సుభాష్‌చంద్ర బోస్
- అంగరలో శెట్టిబలిజ సామాజిక వర్గీయుల సమావేశం



అంగరలో మాట్లాడుతున్న పిల్లి సుభాష్ చంద్రబోస్

కపిలేశ్వరపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శెట్టిబలిజ సామాజికవర్గీయుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపుతోనే బీసీ సామాజిక వర్గీయుల భవిష్యత్తు తరాలు బావుంటాయని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. అంగరలో శుక్రవారం రాత్రి శెట్టి బలిజ సామాజిక వర్గీయుల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శీలం గోవిందు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ మాట్లాడారు. ఎంపీ బోసు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాష్ట్ర మాజీ గౌడ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ పాలిక శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ మహిళా విభాగం కార్యదర్శి అనుసూరి పద్మలత, ఏపీ దృశ్యకళల చైర్మన్ కుడుపూడి సత్యశైలజ, నాయకులు కుడుపూడి భరత్‌లకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఎంపీ బోసు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు అత్యధిక కీలకమైనవన్నారు. బీసీలకు అన్ని విధాలా సంక్షేమాన్ని అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ శెట్టిబలిజలకు అండగా నిలుస్తానన్నారు. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, శీలం గోవిందు మండల సాగు సలహా మండలి సభ్యులు మేడిశెట్టి దుర్గారావు, అంగర, పడమరఖండ్రిక గ్రామాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మేడిశెట్టి దుర్గారావు, అడ్డాల శ్రీనివాస్, తిరునాతి ఆదిలక్ష్మి, వాసా కోటేశ్వరరావు, మండల శెట్టిబలిజ సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు వాసంశెట్టి వాసు, వనుం పార్థసారథి, శెట్టిబలిజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రకాశ్‌కు మద్దతుగా ప్రచారం



గొల్లపాలెంలో ప్రచారంచే స్తున్న బోస్ కుటుంబ సభ్యులు



మాలపాడులో ప్రచారం చేస్తున్న దివ్యశ్రీ, ఎంపీపీ భవాని, సర్పంచ్ ప్రియాంక తదితరులు

కాజులూరు: రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌కు మద్దతుగా రాజ్యసభ సభ్యులు (ఎంపీ) పిల్లి సుబాష్‌చంద్రబోస్ కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం గొల్లపాలెంలోని ఆదిమూలల కాలనీ, పాపాయమ్మపేట, ఊడావారిపేట, చీకట్లవారిపేటలలో ఎంపీ పిల్లి సుబాష్‌చంద్రబోస్ పెద్ద కోడలు పిల్లి స్వాతి, కుమార్తె అరుణ ఇంటింటా పర్యటించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమానిక, మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, పార్టీ నాయకులు పెంకే బీమన్న, ఎస్ ఈశ్వరరెడ్డి, పృథ్వీరాజ్, రేఖపల్లి సత్తిబాబు, వెంకన్న, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మాలపాడులో పిల్లి దివ్యశ్రీ విస్తృత ప్రచారం

రామచంద్రపురం రూరల్: మాలపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ సతీమణి పిల్లి దివ్యశ్రీ శనివారం రాత్రి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు గ్రామ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చి తన భర్త సూర్యప్రకాశ్‌ను ఎమ్మెల్యేగా, ఎంపీగా రాపాక వరప్రసాద్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట ఎంపీపీ అంబటి భవాని, గ్రామ సర్పంచ్ గంటా సుజన ప్రియాంక, మాజీ సర్పంచ్ అశ్వినికుమార్, నాయకులు ఉన్నారు.

జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం

- 7, 8 వార్డుల్లో పృథ్వీరాజ్ ప్రచారం
- మూడో వార్డులో చైర్‌పర్సన్ దుర్గారాణి పర్యటన



వార్డుల్లో కౌన్సిలర్‌లతో ప్రచారం చేస్తున్న పృథ్వీరాజ్



3వ వార్డులో చైర్‌పర్సన్ రాణి, రాజబాబు ప్రచారం

మండపేట: ఎస్సీ, ఎస్టీలను అక్కున చేర్చుకుని వారి అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని యువనేత తోట పృథ్వీరాజ్ అన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా మండపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు విజయాన్ని చేకూర్చడానికి ఆయన శనివారం పట్టణంలోని 7, 8 వార్డుల్లో పర్యటించారు. రెండు వార్డుల కౌన్సిర్లు సవరపు సతీష్, మందపల్లి రవికుమార్‌ల నాయకత్వంలో విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు చోడే శ్రీకృష్ణ, ఆయన ఎస్సీ పేటల్లో పర్యటించారు. స్థానికంగా వుండే మహిళలు, వృద్ధులను పృథ్వీ ఆప్యాయంగా పలకరించారు. తన తండ్రి తోట త్రిమూర్తులును ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మందపల్లి సంజీవరావు, కొడమంచిలి భాస్కరరావు, యార్లగడ్డ ప్రకాష్, మందపల్లి సుధాకర్, మడికి ఆనందరావు, సిందురుపు సత్తిబాబు, తాతపూడి సురేష్, కొడమంచిలి వేణు, జిత్తుగ పెద్ద, ఖండవల్లి చంటి, కొల్లు రవి, వలంటీర్లు లంక రాజు, రమణ, కౌన్సిలర్లు ప్రసాద్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వేగుళ్ల మొసలి కన్నీరు నమ్మొద్దు

నియోజకవర్గంలో ప్రజల కోసం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మొసలి కన్నీరు నమ్మొద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ(రాజబాబు) అన్నారు. మూడో వార్డులో వారివురు పార్టీ నాయకులను వెంట బెట్టుకుని తోట గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఆ వార్డు ఇన్‌చార్జి చావా శిరీష్ చౌదరి తన అనుచరులతో వారికి ఘన స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించారు. అనంతరం బ్యాంకు కాలనీలో పలు వీధుల్లో పర్యటించారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, నాయకులు పిఠాపురం సత్యనారాయణ, షేక్ ఆలీఖాన్ బాబా, లేగా వెంకన్న, పంపన శ్రీనివాస్, జొన్నపల్లి సత్తిబాబు, కొప్పిరెడ్డి కిట్టయ్య, దుగ్గిరాల రాంబాబు, మహంతి అసిరినాయుడు, సాధనాల శివ భగవాన్, పురుషోత్తం,శ్రీను తదితరులు ఉన్నారు.

రూరల్‌లో తోట ప్రత్యూష

కేశవరంలో తోట ప్రత్యూష మావయ్య త్రిమూర్తులుకు మద్దతుగా ప్రచారం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ శ్రీనివాస్ సారథ్యంలో ఆమె గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. త్రిమూర్తులు గ్రామానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎస్సీ కాలనీలో వున్న బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు అన్నందేవుల కృష్ణారావు, మొక్కపాటి శ్రీను, చంద్రమళ్ల పోతురాజు, కొప్పిరెడ్డి ప్రసాద్, పాలంకి కమల, సొసైటీ చైర్మన్ కూసు దొరజీ, సలాది శివ, పెదపాటి ఉమామహేశ్వరావు, యడ్ల రవి, రాజు, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 7, 10 తేదీల్లో హోమ్ ఓటింగ్

రాయవరం: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండపేట నియోజకవర్గంలో ఈ నెల 7, 10వ తేదీల్లో హోమ్ ఓటింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు మండపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డీవీఎస్ ఎల్లారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి వద్దనే ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, దివ్యాంగుల ఓటర్లకు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. ఈ నెల 7వ తేదీన ఏదైనా కారణం చేత హోమ్ ఓటింగ్‌ను వినియోగించుకోని వారికి ఈ నెల 10న అవకాశం కల్పిస్తామన్నారు.

పోస్టల్ బాలెట్ ఓటింగ్‌కు సర్వం సిద్ధం

ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్టు మండపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎల్లారావు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ఈ నెల 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చన్నారు. మండపేట మండలం మారేడుబాక గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మండపేట నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఇదే నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న వారు ఈ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. మండపేటలో విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారికి కూడా ఇక్కడే పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు.

రామచంద్రపురం: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం నుంచి 7వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు రిటర్నింగ్ అధికారి, రామచంద్రపురం ఆర్డీవో ఎస్.సుధాసాగర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే పీవో, ఏపీవో, ఇతర అధికారులకు స్థానిక వీఎస్ఎం కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వహిస్తూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్నవారు పట్టణంలోని వీఎస్ఎం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని విధులు నిర్వహించి ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉన్నవారు కూడా వీఎస్ఎం డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న ఇతర నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉన్న వారు కూడా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని తెలిపారు. 85ఏళ్ల నిండిన వృద్ధులకు ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఓటరు నివసించే గృహంలో ఓటింగ్ జరుగుతుందన్నారు. ఆయా ఫెసిలిటీ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ల కేటాయింపు స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరిచేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని ఆర్వో విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

రామచంద్రపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధాసాగర్



రామచంద్రపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గంలో సర్వం సిద్ధం చేసినట్టు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ సుధాసాగర్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆర్వో ప్రత్యేక ఇంటర్వ్యూ..

ప్ర: నియోజకవర్గంలో కొత్త ఓటర్లతో కలిపి మొత్తం ఓటర్లు ఎందరు?

ఆర్వో: నియోజకవర్గంలో మహిళా ఓటర్ల సంఖ్య అధికం. మొత్తం ఓటర్లు 2,03,207 కాగా మహిళలు 1,02,524, పురుషులు 1,00,682, థర్డ్ జెండర్ ఒకరు.

ప్ర: మండలాల వారీగా ఓటర్లు?

ఆర్వో: రామచంద్రపురం అర్బన్‌లో 35,758 కాగా, మహిళలు 18,556, పురుషులు 17,202. రూరల్‌లో 56,204, మహిళలు 29,374, థర్డ్ జండర్ ఒకరు, పురుషులు 28,829. కాజులూరు మండలంలో 56,950, మహిళలు 28,475, పురుషులు 28,475, కె.గంగవరం మండలంలో 52,295 కాగా, మహిళలు 26,119, 26,176 మంది ఓటర్లు ఉన్నారు.

ప్ర: నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూత్‌లు?

ఆర్వో: రామచంద్రపురం అర్బన్, రూరల్, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో 137 లొకేషన్స్‌లో 239 పోలింగ్ స్టేషన్లున్నాయి.

ప్ర: హోం ఓటింగ్‌కు ఎన్ని దరఖాస్తులొచ్చాయి?

ఆర్వో: మొత్తం 63 దరఖాస్తులందాయి. అందులో 25 మంది 85 ఏళ్లు దాటిన వారున్నారు. మిగిలిన 38 దివ్యాంగులు, మంచపై ఉన్నవారున్నారు.

ప్ర: మొత్తం పోలింగ్ సిబ్బంది?

ఆర్వో: ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పీవో, ఏపీఓ నలుగురు ఓపీవోలు ఉంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మొత్తం ఆరుగురు ఉంటారు. రిజర్వులో ఉన్నవారు కాకుండా, 1,434 మంది ఎన్నికల విధులు నిర్వహిస్తారు.

ప్ర: పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రం ఎక్కడ? ఎప్పుడు పంపిణీ చేస్తారు?

ఆర్వో: పోలింగ్ ముందు రోజు ఈ నెల 12న ఉదయం 7 నుంచే స్థానిక వీఎస్ఎం కళాశాలలో మెరిటీయల్ ఇస్తాం. ఎండల తీవ్రత కారణంగా త్వరగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: మొత్తం ఎన్ని రూట్లు? వాహనాలెన్ని?

ఆర్వో: 239 పోలింగ్ కేంద్రాలకు 24 రూట్లు ఏర్పాటు చేశాం. ప్రతి రూట్‌కు రెండు బస్సుల్లో నాలుగు నుంచి ఐదు పోలింగ్ కేంద్రాల మెటీరియల్, సిబ్బంది వెళతారు. 40 సీటింగ్ 40 బస్సులతో పాటు, ఆర్టీసీ నుంచి 15 బస్సులను తీసుకున్నాం. బస్సులు వెళ్లని రూట్లకు 8 టాటా మినీ వ్యాన్లను ఏర్పాటు చేస్తున్నాం. కే.గంగవరం మండలంలోని గోదావరి మధ్యలోని శేరిలంకకు వంతెన మీదుగా ఒక వ్యాన్ ద్వారా పంపుతాం.

ప్ర: పోస్టల్ బ్యాలెట్ల విషయం?

ఆర్వో: పోస్టల్ బ్యాలెట్లకు ఈ నెల 5, 6 తేదీల్లో వీఎస్ఎం కళాశాలలో బాక్సులు ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గానికి చెంది, వేరే చోట ఓటు ఉన్న వారు 481 మంది ఉండగా, నియోజకవర్గంలో ఉన్న వేరే జిల్లావారు 685 మంది వరకూ ఉన్నారు.

ప్ర: బ్యాలెట్‌లో ఎంత మంది?

ఆర్వో: మొత్తం 13 మంది పోటీలో ఉన్నారు. నోటాతో కలిపి 14 ఉంటాయి.

ప్ర: ఎన్ని ఈవీఎంలు అందుబాటులో ఉంటాయి?

ఆర్వో: 20 శాతం రిజర్వుతో కలిపి మొత్తం 239 పోలింగ్ బూత్‌లకు 286 ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయి.

ప్ర: ఓటర్ స్లిప్పుల పంపిణీ?

ఆర్వో: ఈ నెల ఏడో తేదీ వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ జరుగుతుంది. ఓటు వేసేందుకు ఓటరు స్లిప్పులతో పాటు ఈపీసీ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డు పోలింగ్ కేంద్రాలకు తీసుకురావాలి.

ప్ర: ప్రచారం సంగతేంటి?

ఆర్వో: పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారాన్ని ఆపివేయాలి.ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగుస్తుంది.

ప్ర: కౌంటింగ్ ఎక్కడ?

ఆర్వో: పోలింగ్ అనంతరం ఈవీఎంలను అమలాపురం మండలం అనాతవరంలోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలకు తరలిస్తాం. కౌంటింగ్ అక్కడే జరుగుతుంది.